## ఉత్కృష్ట సేవా పతకం పొందిన మరికల్ నివాసి



అవినాష్ మహంతి చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న బాలయ్య

**చౌడపూర్ జనవరి21,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన పోచయ్య లక్ష్మ మ్మల ఏకైక కుమారుడు పోలీసు బాలయ్య 2024 సంవత్సరం గాను ఉత్కృష్ట సేవా పథకంకి ఎంపిక య్యాడు 2సంవత్సరాల నుంచి పోలీసు విధులోన్ల ఉన్న బాలయ్య సెక్షన్ ఇంచార్జీ కోర్డు విధుల కేసుల విచారణలో సత్ప్రవర్తనతో విధులు నిర్వహించినందుకకు గాను అవినాష్ మహంతీ చేతుల మీదుగా ఉత్కృష్ట సేవ పతకాన్ని స్వీకరించారు.గతంలో కూడా సజ్జనార్, స్టీఫెన్ రవీంద్ర వంటి పోలీస్ ఉన్నతాధికారులే అవార్డులను పొందాడు సేవ పథకం పొందినందుకుగాను మరికల్ గ్రామంలో తల్లిదం డ్రులు, గ్రామ స్తులు ఆనందం వ్యక్తం చేశారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## చేవెళ్ళ ఎంపీ రంజిత్‌రెడ్డిని కలిసిన బార్వాద్ గ్రామ సర్పంచు

**కోట్‌పల్లి,జనవరి 21, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచు వెంకటేష్‌యాదవ్ ఆదివారం నాడుహైదరాబాద్‌లోని చేవేళ్ళ ఎంపీ రంజిత్‌రెడ్డి నివాసంలో కలిసి తన అయప్ప మాల తదనంతరం శబరియాత్ర ముగించుకోని ప్రసాదం ఇచ్చి గౌరవ మర్యాద పూర్వకంగా కలిశారు. అదే విధంగా కోట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ తన గ్రామ కరీంపూర్ గేట్ సమీపంలో ఉన్న నిర్మించిన మైటీ కన్వెన్షన్ ఫంక్షన్‌హాల్‌ని ఈనెల 24,న ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో రాకేష్ పం తులు తదితరులు ఉన్నారు,



ఎంపీ రంజిత్‌రెడ్డిని కలిసి అయప్ప ప్రసాదం ఇస్తున్న బార్వాద్ గ్రామ సర్పంచు వెంకటేష్‌యాదవ్

## భూవివాదంలో గొడవ

### అన్నపై తమ్ముడు దాడి

**ఆదిభట్ల జనవరి 21,ప్రభాతవార్త :** భూవివాదమై చెలరేగిన గోడవలో అన్నపై తమ్ముడు దాడి చేసిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఆదిభట్ల పోలీసుల వివరాల ప్రకారం...కురుమల గూడలో నివాసం ఉంటున్న దనరాజ్ గిరి రాజ్ వీరేష్ కొమరయ్య,సంతోష్ అను ఐదు మంది అన్న దమ్ములు ఉంటున్నారు.అయితే కురుమలగూడలో తమకు సంబంధించిన భూమిగట్టు కోసం వీరి మద్య వాగ్వాదం జరగగా గోడవ పెద్దగా జరిగింది.ఈ గొడవలో భాగంగా ధనరా జ్‌పైన కొమురయ్య పారతో దాడి చేశాడు.ధనరాజ్ పరిస్థితి విషమంగా ఉంది.ఈ ఘటనపై దనరాజ్ కుమారుడైన కళ్యాణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తుర్కపల్లిలో జరిగిన జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ సమావేశం



తుర్కపల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో జరిగిన జిల్లా బికెఎస్ సమావేశం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 21, ప్రభాతవార్త**

తుర్కపల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా సమావేశం జరిగింది. ఆదివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామ సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో జిల్లా బికెఎస్ అధ్యక్షులు కె.రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా సమావేశం జరిగింది. గత సంవత్సర కాలంగ జిల్లాలో భారతీయ కిసాన్ సంఘ్ నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష చేసి, వచ్చె నెల ఫిబ్రవరి 1నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి చర్చించినట్లు జిల్లా అధ్య క్షులు కె.రాజేందర్‌రెడ్డి తెలిపారు. అఖిల భారత కార్యవర్గ సభ్యులు ముదిగంటి శ్రీధర్‌రెడ్డి పాల్గొని భారతీయ కిసాన్ సంఘ్ ప్రధాన లక్ష్యం ఉద్దేశ్యాన్ని వివరిస్తూ మార్గదర్శకం చేశారు. దీనిలో పెసర నర్సా రెడ్డి రైతులకు పలు సలహాలు, సూచనలు చేయటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సురేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పి.సుదర్శన్‌రెడ్డి, జిల్లా సభ్యులు, మండల సభ్యులు, ఇతర సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను సాధించాలి



అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జ్ఞానమాల కార్యక్రమం జరిగిన దృశ్యం

**కీసర, జనవరి 21, ప్రభాతవార్త**

కీసర మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఆదివారం 104వ వారం జ్ఞానమాల కార్యక్రమం యువతకు ఆదర్శంగ నిర్వహించారు. కీసర మండలంలో జరిగిన ఈ కార్యక్రమంలో చీర్యాల గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులు శివలింగాల శ్రీనివాస్‌గౌడ్ గారితో జ్ఞానమాల కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించటం జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను సాధించాలని, అదే విధంగ ఓటు హక్కు విలువను భారత రాజ్యాంగం నిర్మాణంలో అంబేద్కర్ కృషి చారిత్రాత్మకమన్నారు. ఈ కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బి.కుమార్, పి.వేణుగోపాల్, కోశాధికారి కె.శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.

## నాగారంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**కీసర, జనవరి 21, ప్రభాతవార్త**

నాగారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం కీసర మండలం నాగారం మున్సిపాల్టీలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్‌కుమార్ పాల్గొన్నారు. దీనిలో కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల, పోస్టాఫీస్‌ల ద్వారా సామాన్య ప్రజలకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం ద్వార లబ్ధిపొందిన వారి అనుభవాలను తెలియజేయటం జరిగింది. లబ్ది పొందిన వినియోగదారులు వారి అనుభవాలను అందరి ముందు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు నాగేశ్‌గౌడ్, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, పంగా హరిబాబు, కోఆప్షన్‌సభ్యులు షఫీ, మున్సిఫల్ మేనేజర్ కె.చంద్రశేఖర్, శానిటర్ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఐ.శ్రీనివాస్‌లు, నోడల్ ఆఫీసర్ కెనరా బ్యాంకు మేనేజర్ అనిల్‌కుమార్ గద్దె ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




వికసిత్ భారత్ సంకల్పయాత్రలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌కుమార్,పాల్గొన్న తదితరులు

# నేడు అయోధ్యలోని శ్రీరామ మందిరంలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం

### జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో, మున్సిపాల్టీలోనూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కల్యాణోత్సవాలు

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జనవరి 21, ప్రభాతవార్త**

అయోధ్యలోని శ్రీరామ మందిరంలో సోమవారం ఉదయం శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట జరుగనున్నందున దీంతో జిల్లాలోని అన్ని గ్రామాల్లోనూ, మండలాల్లోనూ, మున్సిపాల్టీల్లోనూ రామాలయాల్లో, శివాలయాల్లో, శ్రీహనుమాన్, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించటనున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఇప్పటికే పలు ఆలయాలు విద్యుత్ దీపాలంతో, పచ్చటి తోరణాలతో అలంకరించారు. గత పదిహేను రోజుల నుంచి జిల్లాలోని వివిధ గ్రామాల్లో, పట్టణాల్లోనూ శ్రీరాముని అక్షింతలు ప్రతి ఇంటా గడప.. గడపరే శ్రీరామ సేవా కింద సేవకులు పర్యటించి ప్రజలకు అందజేయటం జరిగింది. గ్రామాల్లో, పట్టణాల్లోనూ శ్రీరాముని అక్షింతలకు,కలశంకు మంగళహారుతులు పట్టి మహిళలు ఇళ్ల వద్ద స్వాగతం పలికి అక్షింతలను సేవకుల నుంచి స్వీకరించటం జరిగింది. అయోధ్యలోని శ్రీరామ మందిరంలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట జరుగుతున్నందున అక్కడికి వెళ్లని వారు గ్రామాల్లో, పట్టణాల్లోని ప్రజల సౌకర్యం కోసం రామాలయాల్లో, శివాలయాల్లో, హనుమాన్, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లోనూ లైవ్ కార్యక్రమాన్ని చూడటానికి ఎల్ఎడ్ స్క్రీన్‌లు ఏర్పాటు చేయటానికి ఏర్పాట్లు చేసినట్లు పలు గ్రామాల నిర్వాహకులు తెలుపటం జరిగింది. శ్రీరామనామం జపంతో భక్తి పాటలతో ఆలయాలు మారుమోగనున్నాయి. చాలా ప్రాంతాల్లో రాజకీయా లకు అతీతంగ హిందూ ధర్మసాంప్రదాయం ప్రకారం శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగ ఆలయాలను భక్తులు పాల్గొని పూజలు చేయనున్నారు. రామాలయా ల్లో పలు చోట్ల శ్రీసీతారామ కల్యాణమహోత్సవాలు, శ్రీరాముని శోభాయాత్రలు నిర్వహించనున్నారు. శ్రీరామమందిర నిర్మాణం పూర్తి జరిగి శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంను జరుపుకోవటం హిందువులు దేశవ్యాప్త పండుగగా జరుపుకుంటున్నట్లు స్పష్టం అవుతుంది. శ్రీరాముని పూజల సందర్భంగ ప్రతి ఇంటా వాకిట్లో ముగ్గులు, ద్వారాలకు పచ్చటి తోరణాలు, సాయంత్రం శ్రీరాముని అక్షింతలు వేసుకుని పూజలు చేసి



శామీర్‌పేటలోని శ్రీరామాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరణ, పూజలకు ఏర్పాట్లు చేసిన దృశ్యం

దీపాలు వెలిగించటం జరుగుతుందని అందరికి తెలియజేయటం జరిగిందని పలువురు సేవకులు వివరిం చటం జరిగింది. ప్రతి ఇంటా, ప్రతి రామాలయాల్లో, శివాలయాల్లోనూ, హనుమాన్ ఆలయాల్లోనూ పూజలు నిర్వహించనున్నారు. సోమవారం భక్తులు అంత పం డుగ వాతావరణంలో ఉంటూ భక్తి పారవశ్యంతో ఆల యాలకు వెళ్లి శ్రీస్వామి వారిని దర్శించుకోవటం పూ జలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఆలయాలు అన్ని కూడ భజనలు, భక్తి పాటలతో, ఆట పాటలతో ఊరేగింపులు కూడ నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఆలయాలు అన్ని కూడ విద్యుత్ దీపాలతో, పచ్చటి తోరణాలతో వెరజిల్లుతున్నాయి. సోమవారం శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగ శ్రీరాముని పండుగగా ప్రజలు జరుపుకోనున్నారు.

అదే విధంగా శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీలోనూ పలు గ్రామాల్లో సోమవారం శ్రీరాముని కల్యాణోత్సవాలు, శోభాయాత్రలు నిర్వహించటానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేయటం జరిగింది. అయితే తూంకుంటలోని శివాలయంలో శ్రీసీతరాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్నందున ముందుగా సోమవారం ఉదయం 10గంటలకు శ్రీసాయిబాబ ఆలయం నుంచి పల్లకిలో ఆటపాటలతో శ్రీసీతారాముల ఎదుర్కొలు కార్యక్రమం నిర్వ హిస్తున్నారు. ఉదయం 11.30గంటలకు శివాలయంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం జరుగనున్నట్లు, ఆ తరువాత అన్నదాన ప్రసాద కార్యక్రమం జరుగుతుం దని భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు కోరటం జరిగింది. శామీర్‌పేటలోని రామాలయంలో (హనుమా న్ ఆలయం)లో అయోధ్యలోని శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తులు వీక్షించటానికి లైవ్ స్క్రీన్ ఏర్పాటు చేయటానికి సిద్ధం చేశారు. మిగతా గ్రామాల్లోనూ పలు ఆలయాలను ముస్తాబు చేసి శ్రీరాముని ప్రత్యేక పూజలు,కల్యాణోత్సవాలు నిర్వహించటానికి ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులతో ఆలయాలు కిటకిటలాడనున్నాయి.



ఆగిపోయిన వంతెన నిర్మాణపనులు

## వంతెనకు మోక్షం ఎప్పుడో?

### అసంపూర్తిగా పనులు.. పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు.. ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

**ధారూర్ ,జనవరి 21, ప్రభాతవార్త:**

ధారూర్ వంతెన నిర్మాణం పనులు సకాలంలో పూర్తికాక వర్షాకాలంలో వివిధ గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు తప్పడంలేదు. నిర్మాణం పనులు సకాలంలో పూర్తి కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఎవరూపట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. 2016లో కురిసిన భారీ వర్షానికి ధారూర్ స్టేషన్ దోర్నాల గ్రామ సమీపంలో మెథడిస్ట్ క్రిస్టియన్ జాతర ప్రాంగణం వద్ద వంతెన కొట్టు కుపోయింది. దీంతో నాగారం తగిరోపుల అంపల్లి మైలారం మోమిన్ కలాన్ మోమిన్ ఖుర్దు రాజాపూర్ రాస్నం తదితరగ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయ్యాయి. 2028లో వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.4.70 కోట్లు మంజూరు చేసింది. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కొంత వరకు పూర్తి చేసి వదిలేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమని అధికారులు మరో కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. పనులు చేపట్టిన రెండో కాంట్రాక్టర్ పిల్లర్లకే పరిమితం చేసి ఏదో కారణం చెప్పి పనులు నిలిపివేశారు. దీంతో ప్రజల నుంచి ఒత్తిడి రావడంతో మరో కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. త్వరగా వంతెన నిర్మాణం పూర్తయితే తమ కష్టాలు తీరుతాయని భావించిన ప్రజలకు నిరాశే మిగులుతుంది. ఆరేళ్లుగా వర్షాకాలంలో అవస్థలు పడుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వర్షానికి పొంగిపొర్లుతున్న వాగు (ఫైల్)

### ఈ ప్రభుత్వమైనా చొరవ చూపాలి

అప్పట్లో ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు వంతెన సమీపంలో ధర్నా చేపట్టి సకాంలో వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలని కూర్చున్నారు. స్పందించిన అధికారులు ప్రజాప్రతినిధులు పనులు శరవేగంగా చేయడం ప్రారంభించారు. వర్షాలకు వాగు ఉధృతి తగ్గక పోవడంతో పనులు నిలిపి వేశారు. ఆగుతూ సాగుతూ కొనసాగిన పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమైన చొరవ తీసుకుని వంతెన నిర్మాణం పనులు పూర్తి చేసి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయాగ్రామాల ప్రజలు కోరుతున్నారు.



జిల్లా కేంద్రంలోని గ్యాస్ గోదాం వద్ద వంట గ్యాస్ సిలండర్‌ల కోసం బారులు తీరిన వినియోగదారులు

## గ్యాస్ గోస..

### నెల రోజులు గడుస్తున్న అందని వంట గ్యాస్ గోదాం వద్ద పడిగాపులు కాస్తున్న వినియోగదారులు పట్టించుకోని అధికారులు

**వికారాబాద్,జనవరి 21, ప్రభాతవార్త:** ప్రభుత్వాలు మారితే కష్టాలు తీరుతాయంటే.. మరిన్ని కష్టాలు చవి చూడాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. గుప్పెడు మెతుకులు నోట్లో పోవాలంటే పొయ్యి వెలగాల్సిందే. పూర్వం రోజుల్లో అయితే అడవికి పోయి కట్టెలు తెచ్చి పొయ్యి వెలిగించేవారు. ప్రస్తుత రోజుల్లో కట్టెలు తెచ్చే పరిస్థితి లేదు. అటవీ సంరక్షణ చట్టాలు అలా ఉన్నాయి మరీ. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వాలు సైతం వంట గ్యాస్ సిలండర్‌లను పంపిణీ చేసి కట్టెల పొయ్యికి దూరం చేసి, పొగ నుంచి మహిళలను కాపా డిన మెప్పు ప్రభుత్వాలు సొంతం చేసుకున్నాయి. ప్రస్తు తం ఏ ఇంటా చూసిన వంట గ్యాస్ సిలండర్ పొయ్యిలే దర్శనమిస్తాయి. ప్రభుత్వాలు సైతం మహిళా ఓటర్ల మెప్పు పొందేందుకు వంట గ్యాస్ సిలండర్‌లపై సబ్సి డీలను సైతం ఎన్నికల్లో హామీలు గుప్పించారు. సబ్సిడీ మాట దేవుడెరుగు..అసలుకే ఎసరు వచ్చింది. గ్యాస్ సిలండర్ దొరకాలంటేనే రోజుల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తుంది. ఈ గ్యాస్ కష్టాలు మారుమూల పల్లెల్లో కాదు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోనే గ్యాస్ గోస తప్పడం లేదు. గత నెల రోజులుగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో వంట గ్యాస్ సిలండర్‌ల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వికారా బాద్ పట్టణం, వికారాబాద్ మండలానికి సంబంధించి పట్టణంలోని అంబికా గ్యాస్ ఏజె న్సీ వారే వంట గ్యాస్ సిలండర్లను సరఫరా చేస్తారు. గతంలో వంట గ్యాస్ కోసం బుకింగ్ చేస్తే వారం రోజుల్లోగా గ్యాస్ సిలండర్ ఇంటికి వచ్చేది. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక గ్యాస్ కష్టాలు మొదలయ్యాయని వంటింటి మహిళలు వాపోతున్నా రు. నెల రోజుల నుంచి ఇంటి వరకు గ్యాస్ సిలండర్ సరఫరా చేయకపోగా, గోధాంకు వెళ్ళినా గ్యాస్ సిలండర్ ఇవ్వడం లేదని ప్రజలు వాపోతున్నారు. సం బంధిత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళిన ఫలితం లేకుండా పోయిందని గ్యాస్ వినియోగదారులు పేర్కొంటున్నారు. కూలీ పనికి వెళ్తే నే పూట గడిచే రోజు కూలీలు సైతం గ్యాస్ సిలండర్ కోసం పనులు మానుకుని గ్యాస్ గోధాం వద్ద నిరీక్షిస్తున్న సంబంధిత శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తన్నట్లు వ్యవహ రిం చడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పం దించి గ్యాస్ సిలండర్ కొరత లేకుండా తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరు తున్నారు. గ్యాస్ కొరతపై జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేశ్వర్‌ను వివరణ కోరేందుకు ఫోన్ చేయగా ఫోన్ ఎత్తకపోవడం గమనార్హం.

## శ్రీనివాస్‌రావుకు ఉత్తమ విశిష్ట అధ్యాపక అవార్డు



అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్‌రావు

**ఘట్‌కేసర్, జనవరి 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం అనురాగ్ విశ్వవిద్యా లయం అధ్యాపకుడు డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావుకు ఉత్తమ విశిష్ట అధ్యాపక అవార్డు లభించింది. గత రెండు దశాబ్దాలకు పైగా ఇంగ్లీష్ మాధ్యమంపై ఉచిత స్పోకెన్ ఇంగ్లీస్ తరగతులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మోటివేషన్ తరగ తులు ఇస్తూ విద్యారంగంలో విశిష్ట సేవలను అందించిన శ్రీనివాస్‌రావుకు అం బిషన్స్ కెరీర్ కౌన్సిల్ సంస్థ నుంచి విశిష్ట ఉత్తమ అధ్యాపకుని అవార్డును ఇచ్చారు. ఈమేరకు హైదరాబాద్‌లోని రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో జనగామ శాసనసభ్యులు-అనురాగ్‌విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా శ్రీనివాస్‌రావు అవార్డును అందుకున్నారు. మహిపతి శ్రీనివాస్‌రావును ఏయూ సీఈఓ ఎస్.నీలిమ, వివిధ విభాగాల డీన్లు, అధ్యాపకులు అభినందించారు.

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం: క్రిష్ణమూర్తి

**ఘట్‌కేసర్, జనవరి 21, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ అందించిన సేవలు మరువలేనివని ఘట్‌కేసర్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ఎదుగని క్రిష్ణమూర్తి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 44వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. మాజీ వైఎస్ ఎంపిపి క్రిష్ణమూర్తి ముఖ్యఅతిధిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను ఆయన కొనియాడారు.అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గుమ్మడి దుర్గేష్, ఉపాధ్యక్షులు పడిగెం అంజనేయులు, ప్రధానకార్యదర్శి గనుమళ్ల మల్లేశ్, కోశాధికారి బద్దం శంకర్, సలహాదారులు అనిల్, శ్రీకాంత్, ధనుంజయ్, మాజీ అధ్యక్షులు బద్దం నాగరాజు, సభ్యులు మురళీ, సాయి, శివ, సుమంత్, లింగం పాల్గొన్నారు.



నిత్యం వందలమంది సిబ్బందితో పెద్ద పెద్ద సిమెంటు పిల్లర్లను ఏర్పాటు చేసి ప్రహారీగోడ నిర్మిస్తున్న దృశ్యం

## వాగుల్లో అక్రమంగా నిర్మాణాలు

### వరదొస్తే పంట పొలాలు మునక ఇదేమిటని ప్రశ్నిస్తే బెదిరింపు కాల్స్

#### సంబంధం లేదంటున్న రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు

**మొయినాబాద్, జనవరి 21 ప్రభాతవార్త:** వర్షాకాలం వస్తే వర్షపు నీరు పొంగిపొర్లే వాగులు, వంకలకు అడ్డుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. అక్రమంగా వెంచర్ల పేరుతో ఇష్టానుసారంగా వాగులను చీల్చి వారికి అనుకూలంగా ప్రహారీగోడలు నిర్మిస్తుంటే స్థానిక రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళితే మాకు సంబంధం లేదంటూ అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సంబంధిత పంచాయతీ అధికారులదీ అదే తీరు. మరి ఎవరికి ఫిర్యాదు చేయాలి, ఎవరు న్యాయం చేస్తారు.



ప్రహారీగోడ లోపల రోడ్లు వేసి వెంచర్లుకు సంబంధించిన చిన్న చిన్న తంబాలని ఏర్పాటు చేసిన రియల్టర్లు


మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామ రెవెన్యూలో సర్వే నెంబర్ 275, 272, 271, 273, 280, 281, 282లో ఉన్న భూములు రెండు పంటలు పండుతూ పచ్చగా ఉంటే అక్కడ ఇస్టానుసారంగా రోడ్లు వేసి నగరం నుంచి పెద్ద పెద్ద టిప్పర్లతో మొరమట్టిని తెచ్చి వేలాది ట్రిప్పుల మట్టిని పోసి రియల్ ఎస్టేట్లు వెంచర్లు చేస్తున్నారు. టిప్పర్ల వల్ల పంట పొలాలు నాశనం కావడమే కాకుండా రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని పరిస్థితిలో రైతులు ఆవేదన చెందుతున్నారు. సర్వే నెంబర్ 275 మధ్య నుంచి కనకమామిడి పై ఎత్తు నుంచి పడిన వర్షానికి పెద్ద ఎత్తున వాగు హిమాయత్‌సాగర్ వాగుకు లింకు వాగు, వర్షాకాలం వస్తే ఎంతో మంది రైతులకు పశువులకు అనుకూలంగా ఉండే వాగును రియల్టర్లు భూములు కొనుగోలు చేసి వాగుకు అడ్డంగా పెద్ద పెద్ద తూములు వేసి బ్రిడ్జిని నిర్మించారు. సంబంధిత అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా బ్రిడ్జిలు నిర్మించి నల్లటి నేలపై ఎర్రటి మట్టి చల్లి రియల్ ఎస్టేట్ దందా జోరుగా సాగిస్తున్నారు. టిప్పర్ల శబ్దాలకు పశువులు సైతం ఇబ్బంది పడి తెంపుకుని పారిపోతున్నాయి. ఈ సర్వే నెంబర్లలో దాదాపు 30 ఎకరాల్లో వందలాది టిప్పర్లు వచ్చి మొరమట్టిని కాళీ చేస్తూ రోడ్డు వేస్తూ ఉన్నా పంచాయతీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రహారీగోడ నిర్మించవద్దంటూ కొందరు వెళ్లి ప్రశ్నిస్తే ఈ భూముల్లో ఐఎఎస్, ఐపిఎస్, జడ్జిలు ఉన్నారంటూ బెదిరింపులకు దిగుతున్నారు. ప్రహారీగోడ నిర్మాణాన్ని ఆపి ఎలాగున్న వాగును అలాగే ఉంచి వాగులపై పెద్ద తూములు ఏర్పాటు చేసి నిర్మిస్తున్న వంతెనలను తొలగించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## కబ్జా చేశారని ఆరోపణలు చేయడం సరికాదు

### వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా : మున్సిపల్ వైస్‌చైర్మన్

**శంషాబాద్ జనవరి21,ప్రభాతవార్త :** శంషాబాద్ నర్కుడ రహదారిపై ఉన్న వెయ్యి గజాల భూమిని తాను కబ్జా చేశానని కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన ఆరోపణలను మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తీవ్రంగా ఖండించారు.ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...శ్రీ లక్ష్మీ అనే మహి ళకు చెందిన భూమిని తాను కబ్జా చేసినట్లు ఇటీవల కాంగ్రెస్ నాయ కులు ఆరోపించారని వారు చేసిన ఆరోపణలు ఏమాత్రం వాస్తవం లేదని ఆయన అన్నారు.తాను మున్సిపల్ వైస్ చైర్మన్ కావడం వల్లనే రాజకీయ దురుద్దేశంతో 542 సర్వే నంబర్‌లో భూమి ఖరీదు చేసిన మాట వాస్తవమేనని అన్నారు.ఆమెకు విక్రయించిన భూమి యాజమా ని వద్ద తాను కూడా భూమిని ఖరీదు చేశానని తెలిపారు.తాను ఖరీదు చేసిన భూమిలో షెటర్లు నిర్మించడంతో పాటు వాటిని అద్దెకు కూడా ఇచ్చాను అని అన్నారు.ఇదిలా ఉండగా గత సంవత్సర కాలంగా శ్రీ లక్ష్మీ అనే మహిళ కొంతమంది వ్యక్తులను వెంట తీసుకోచ్చి బెదిరింపులకు పాల్పడడంతో ఏడాది క్రితం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.అప్పట్లో కేసు నమోదు చేయని పోలీ సులు ఇప్పుడు తనపై కేసు నమోదు చేయడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.542 సర్వేనెంబరు భూమిని వదిలేసి తాను నిర్మాణం చేపట్టిన స్థలం వద్దకు వచ్చి అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.తనపై ఆరోపణలు చేస్తున్నవారు కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ చిత్తశుద్ధి ఉంటే సర్వే జరిపించి వారి భూమి ఎక్కడ ఉంటే అక్కడ తీసుకోవాలని సూచించారు.తపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని తెలిపారు.

# బాల రాముడి వైభోగం





## అంతా రామమయం

- నేడు అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం
- సర్వాంగసుందరంగా రూపుదిద్దుకుంటున్న నగర దేవాలయాలు
- ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థలు
- అన్నదానాలు, రామభజనలు
- ఆధ్యాత్మిక వాతావరణంలో హైదరాబాద్ నగరం

హైదరాబాద్, జనవరి 21 ప్రభాతవార్త: నగరంలోని అనేక విద్యాసంస్థలు ముందుకు వచ్చి ఈవెంట్ రోజున విద్యార్థులు రామాయణంలోని పాత్రలను పోలిన వేషధారణలను ధరించే కార్యక్రమాలను చేపట్టబోతున్నారు. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ నుంచి ప్రతినిధి బృందాలు ఆలయం ప్రతిష్ట పూజ కోసం తెచ్చిన 'అక్షింతలు' భక్తులకు అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 30వేల దేవాలయాలు సంబంధిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ, నగరం అంతటా బహిరంగ మైదానాలు అయోధ్య రామ మందిరాన్ని పోలిఉండే నిర్మాణాలతో రూపాంతరం చెందాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించిన విధంగా ప్రతి ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించి 'రామజోనయతి'తో కుటుంబాలు పాల్గొనాలని చేసిన విజ్ఞప్తిని ప్రజలు అమలు చేయడానికి సిద్దంగా ఉన్నారు. ఆలయ స్థాపనకు దారితీసిన 500 ఏళ్ళ పోరాటానికి నివాళిగా ఐదుదీపాల వెనుక ప్రతీక. కాగా కొన్ని స్వచ్ఛంద సంస్థలు అయోధ్యలో జరిగే ఆ మహాఘట్టాన్ని ప్రజలందరు ప్రత్యక్షప్రసారం ద్వారా చూసే విధంగా భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లను అందుబాటులోకి తీసుకురానున్నారు. దీంతో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. నగరంలోని కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం, అమ్మపల్లిలోని శ్రీరామచంద్రస్వామి దేవాలయం, మెట్టుగూడలోని శ్రీరామ మందిర్, వివేక్‌నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, మంగల్‌హాట్‌లోని శ్రీరాములవారి ఆలయం, కిషన్‌బాగ్‌లోని శ్రీకృష్ణ దేవాలయం, అత్తాపూర్‌లోని కాళాహనుమాన్ దేవాలయం, కార్వాన్‌లోని కేసరి హనుమాన్ దేవాలయం, జియాగూడలోని రంగనాథస్వామి దేవాలయం, హయత్‌నగర్‌లో శ్రీ రంగనాథస్వామి, చంద్రాయణగుట్టలోని చెన్నకేశవ స్వామి దేవాలయం, ఔటర్‌రింగ్‌రోడ్ మంచిరేవుల వద్ద ఉన్న వేణుగోపాలస్వామి దేవాలయం, నానక్‌రామ్‌గూడలోని శ్రీ రంగనాథస్వామి దేవాలయం, రాజ్‌పాల్ నగరంలోని రామ్ మందిర్, ఫిలింనగర్, కోఠిలోని జగన్నాథస్వామి ఆలయాలు, ఇస్కాన్ టెంపుల్, చిలుకూరు బాలాజీ దేవాలయం, సంఘీ దేవాలయం, కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి దేవాలయం, హైదరాబాద్ శివారు గుమ్మడిదల వద్ద శ్రీరాములవారి దేవాలయం, మరోవైపు రామాలయాలు, హనుమాన్ దేవాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆయోధ్యలో జరిగే రాములవారి విగ్రహ ప్రాణప్రతిష్టకు సంబంధించిన ప్రాముఖ్యతను తెలిపే విధంగా ప్రవచనాలు, ప్రసంగాలను ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలతో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## కార్మిక, కమ్యూనిస్టు ఉద్యమానికి గొప్ప నేత లెనిన్



లెనిన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న రాజేష్, సుజాత

సైఫాబాద్, జనవరి 21 ప్రభాతవార్త: రష్యా విప్లవోద్యమ నిర్మాత, కార్మిక వర్గాన్ని అధికారంలోకి తీసుకువచ్చిన లెనిన్ 100వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఎఐడబ్ల్యూటియు రాష్ట్ర కార్యాలయంలోని జయప్రకాష్ నారాయణ హాల్లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా లేనిన్ చిత్రప టానికి ఎఐడబ్ల్యూటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేష్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లెనిన్ ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తున్న కార్మిక సంఘాలను, పార్టీలను ఏకం చేసి రెండోవ ఇంటర్‌నేషనల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్మిక ఉద్యమానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి ఒక దిక్సూచి ఇచ్చిన గోప్ప నేత అని ఆయన కొనియాడారు. రానున్న రోజుల్లో కార్మికులు మరింతగా సంఘటితమై తమ సంఘం ఆధ్వర్యంలో హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత సంయుక్త మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు బి.సుజాత అధ్యక్షత వహించగా నాయకులు గోవిందనాయక్, నాగేంద్రమ్మ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముడి ప్రాణపతిష్టతో
## ప్రపంచ వ్యాప్తంగా పండుగ వాతావరణం : రాంచందర్‌రావు



శ్రీరామ పట్టాభిషేక మహోత్సవంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, నటుడు తనికెళ్ల భరణి, కన్వీనర్ సూర్యప్రకాష్ అన్నా వజ్జుల

తార్నాక, జనవరి 21 ప్రభాతవార్త: అయోధ్య శ్రీరాముడి ప్రాణపతిష్ట కార్యక్రమంతో ప్రపంచ వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొందని మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాచందర్ రావు పేర్కొన్నారు. అయోధ్యలో శ్రీరామ చంద్రుల విగ్రహప్రతిష్టను పురస్కరిం చుకొని బిజేపి తెలంగాణ ఎండోమెంట్ సెల్(ధార్మిక పరిషత్) ఆద్వర్యంలో ఒ.యూ శివాలయంలో కన్నుల పండువగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు బిజేపీ నాయకులు, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ నాయకులు పెద్ద సంఖ్యలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు మాట్లాడుతూ శ్రీరాముడి విగ్రహప్రతిష్ట భారతీయులందరి పండుగ అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరు మహోత్సవంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ తీరు సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సెల్ జాయింట్ కన్వీనర్ నిరంజన్ దేశాయ్,సినీనటుడు కేశవ్ శంకర్, మాజీ డీజీపీ జయచంద్ర, ఆహ్వాన కమిటీ సభ్యులు అలూరి, వెంకటేష్ గౌడ్, దడిగమ్ సుధాకర్, పంద్రంగి రామకృష్ణ, వాద్రేపు శివాజి, కె.శ్రీదేవి, చింతపల్లి ఫణితో పాటు బిజేపి నాయకులు అజయ్ ముదిరాజ్, కన్నం వేణు,గోవర్ధన్ తధితరులు పాల్గొన్నారు.

## 9.5 లక్షలతో డ్రైనేజీ పైప్‌లైన్



డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పోరేటర్

హైదరాబాద్, జనవరి 21 ప్రభాతవార్త: గోల్నాక డివిజన్‌లోని ఎస్సీ హాస్టల్ లైన్‌లో ఆదివారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, డివిజన్ కార్పోరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ కలిసి 9.5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ పనులకు శంకుస్తాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలతోపాటు నాయకులు ఆర్‌కె బాబు, భరత్, రాము, యూసఫ్ ఉద్దీన్, చారి, నర్సింగ్, పల్లవి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు చేయూతనివ్వాలి : తేలుకుంట



వికలాంగులకు వీల్ చేర్స్‌ను అందజేస్తున్న తేలుకుంట సతీష్‌గుప్త

కంటోన్మెంట్, జనవరి 21 ప్రభాతవార్త: వికలాంగులు, బుద్ధిమాంద్యులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేందుకు స్వచ్ఛంద సంస్థలు చేయూతనివ్వాలని సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్త తెలిపారు. రోటరీ కల్లబ్ సహకారంతో కంటోన్మెంట్ 5వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వికలాంగులకు వీల్ చేర్ స్ను తేలుకుంట చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ కల్లబ్ వంటి సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేద వికలాంగులను హక్కున చేర్చుకొని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు న్యూటన్, కళ్యాణి, చంద్రకాంత్, అనూషలు పాల్గొన్నారు.

## బలరాముడి ప్రాణ ప్రతిష్టలో భారీ ఊరేగింపు



శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఊరేగింపులో జంపనప్రతాప్, భక్తులు

కంటోన్మెంట్, జనవరి 21 ప్రభాతవార్త: అయోధ్యలో బలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టలో భాగంగా ఆదివారం బోయిన్‌పల్లిలో పార్టీలకు అతీతంగా సీతారాముల వేడుకలను బారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్‌తో పాటు వేలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వాడవాడల్లో రామనామ సంకీర్తనలు, నృత్యాలు, ర్యాలీలు పెద్ద ఎత్తున నిర్వహించారు. దేశంలో అయోధ్య రామ మందిరంలో కొలువైయ్యే రాముడి గురించే చర్చించుకుంటూ జపం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కేశవ రావ్, అజయ్, నరి ్సంగ్, అర్జున్,శ్రీనివాస్,క్రిష్ణ, రాయల కుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### చిక్కడపల్లి వీధులో దారితప్పిన వృద్దురాలు
#### స్టేషన్‌కు తీసుకువచ్చిన పెట్రోలింగ్ సిబ్బంది

చిక్కడపల్లి, జనవరి 21 ప్రభాతవార్త: ఓ గుర్తు తెలియని వృద్దురాలు ఆర్టీసిక్రాస్‌రోడ్స్, చిక్కడపల్లి వీధుల్లో తప్పిపోయి తిరుగుతుండగా పోలిస్ పెట్రో లింగ్ సిబ్బంది స్థానిక పోలీసుస్టేషన్‌కు తీసుకువ చ్చారు. అనంతరం స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ ఆ వృద్దురాలి వద్దకు వచ్చి బాధలో ఉన్న ఆమెను అప్యాయంగా పలకరించి ఓదార్చి భోజన సదుపా యాన్ని ఏర్పాటు చేశారు. తన పేరు నరసమ్మ (75)అని, తన భర్తపేరు వెంకటయ్య, తన ఊరు కొత్తగూడెం అని తెలిపింది. వృద్దురాలి గురించి ఎలాంటి వివరాలు తెలిసినా 8712661246 ద్వారా సంప్రదించవచ్చన్నారు.

## బీసీ బిల్లు ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం
#### రాజ్యసభ్యులు, బీసీ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, జనవరి 21 ప్రభాతవార్త: వచ్చె పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టకపోతే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని రాజ్యసభ్యులు, బీసీ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఈ మేరకు కాచిగూడ అభినందన్ హోటల్లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమాశాల్లో బీసీ బిల్లు పెట్టి చట్ట సభల్లో 50 శాత రిజర్వేషన్లు పెట్టాలని,బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రాల్లో భారి భహిరంగ సభలు ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఫిబ్రవరి 5,6తేదిల్లో పార్లమెంట్‌ను ముట్టడిస్తామన్నారు. బీసీలు పార్టీలకతీతంగా భలమైన బీసీ ఉద్యమాన్ని నిర్మించాలని కోరారు. ఈ నెల 25న బీసి ఉద్యోగుల సమావేశాన్ని, 28న బీసీ టీచర్ల సమావేశాన్ని నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, సుందరయ్య, నీల వెంకటేష్, పి.సుధాకర్, టి.రాజ్ కుమార్, నందగోపాల్, జి.కృష్ణ యాదవ్, మోది రాందేవ్, అనంతయ్య, ఉదయ్ నేత, రాజేందర్ పాల్గొన్నారు.

## ఆపన్నులను ఆదుకోనేందుకు ప్రతిర
## స్వచ్ఛంద సంస్థ ప్రత్యేక శ్రద్ద: డా. నిఖిత ఉప్పల



అనాధ ఆశ్రమంలో దుప్పట్లను పంపిణీ చేస్తున్న ప్రతిర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

కుత్బుల్లాపూర్, జనవరి 21 ప్రభాతవార్త : అనాధ లకు చేయూతనిచ్చేం దుకు ప్రతిఒక్కరూ తమ వంతు సహాయ, సహకారాలను అందించాలని ప్రతిర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డాక్టర్.నిఖిత ఉప్పల విజ్ఞప్తిచేశారు. ఆదివారం మహదేవపురంలోని అనాధ ఆశ్రమంలో 52మంది అనాధ పిల్లలకు ప్రతిర స్వచ్ఛంద సేవాసంస్థ ద్వారా దుప్పట్లు పంపిణీ చేయడంతోపాటు పిల్లలు అలవర్చుకోవాల్సి న వ్యక్తిగత ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. ఈసందర్భంగా ప్రతిర స్వచ్ఛంద సంస్థప్రతినిధులు నవీన్, ప్రింద, చాణక్యలతో కలిసి మాట్లాడుతూ ప్రతిర స్వచ్ఛంద సంస్థ ఎలాంటి లాభాపేక్ష లేకుండా 2019లో ఏర్పడిందని వివరించారు, తమ సంస్థ ఆధ్వర్కంలో వృద్దులు, అనాధలు, మహిళల సంక్షేమానికి నిరంతరం కృషిచేస్తుంద న్నారు. సమాజంలో ప్రతిఒక్కరికీ తోడ్పడేందుకు తమవంతు సహాయ, సహకాల్ని అందిస్తున్నట్లు తెలిపారు. రఘు మాట్లాడుతూ సమాజంలో తలెత్తే ఎన్ని అడ్డంకు లనైనా సమర్థవంతంగా ఎలా ఎదుర్కొవాలో వివరించారు. పుట్టినరోజులు, పెళ్లి రోజుల వంటి వాటిని నిర్వహించేవారి నుండి మొదలు అకలి, అర్హత గల ప్రతిఒక్కరికీ ప్రతిర స్వచ్ఛందసంస్థ సహకారాన్ని అందిస్తుందన్నారు.

## మానవాళి శ్రేయస్సుకై కోటి ప్రత్యంగిరా మహాయాగం
#### సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి



కోటి ప్రత్యంగిరా మహాయాగంలో పాల్గొన్న వేదపండితులు

ముషీరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త: సమస్త మాన వాళి శ్రేయస్సుకై కోటి ప్రత్యంగిరా మహాయాగం నిర్వహిస్తున్నట్లు శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి తెలిపారు. ఆదివారం ఎన్టీఆర్ స్టేడియంలో అంగరంగ వైభవంగా కోటి ప్రత్యంగిరా మహాయాగం ప్రారంభమయింది. సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి 88వ అవతరణ ఉత్స వాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ మహాయాగంను స్వామిజీ అగ్ని మండలంతో దీపారాధన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని అరిష్టాన్ని అవినీతి, అక్రమాలను నివారించటానికి యాగాలు ఉపయోగపడతాయని అన్నారు. ఎనిమిది రోజుల పాటు కొనసాగే ఈ యాగంలో 25వేల కిలోల ఎండుమిరపకాయలు వినియోగి స్తున్నామని తెలిపారు. అనంతరం కుర్తాళం శ్రీ సిద్ధేశ్వర పీఠం ఆస్థాన పండితులు రమేష్‌శర్మ మాట్లాడుతూ యావత్ ప్రపంచం ఎదురు చూస్తున్న భవ్యమైన రామమందిరంలో రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా 22వ తేదీన 108 నదీ జలాలు, ఐదు సముద్రజలాలతో శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం భారీ ఎత్తున నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమ్యానంద భారతీ స్వామి, పీఠం కోఆర్డినేటర్ మునిపల్లె శ్రీనివాస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచర్ల శశిభూషణ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఐదు దశాబ్దాలుగా చలన చిత్రరంగానికి సేవలందించిన వ్యక్తి నటుడు నరేశ్

చిక్కడపల్లి, జనవరి 21 ప్రభాతవార్త: తెలుగు చలనచిత్రరంగానికి ఐదు దశాబ్దాలుగా సేవలందిస్తున్న నటుడు నరేశ్ అని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం ఇంటర్నేషనల్ తెలుగు మూవీ అసోసియేషన్; 'ఇట్మా', ఫిలిం సంస్థ ఆధ్వర్యంలో సినీ ప్రముఖుల సమక్షంలో తెలుగు సినీరంగానికి యాభై సంవత్స రాలుగా నటుడిగా, నిర్మాతగా వివిధ రకాలుగా సేవలందిసునతన్న డాక్టర్ వికె.నరేశ్‌కు 'ఇట్మా అవార్డు' బహుకరణ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత డాక్టర్ కె.ధర్మారావు ఆధ్వర్యంలో జరిగింది.



బబ్బుగూడ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గెలుపొందిన బోడా వెంకటేశ్వరరావుకు నియామక పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి

## ముగిసిన ఎన్నికలు

యూసుఫ్‌గూడ, జనవరి 21, ప్రభాతవార్త : ప్రతి రెండు సంవత్స రాలకు ఒకసారి జరిగే బస్తీ ఎన్నికల్లో భాగంగా మోతీనగర్ ప్రాంతంలోని బబ్బుగూడ ఈస్ట్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. బస్తీలో మొత్తం 254ఓట్లు ఉండగా ముగ్గురు అభ్యర్థులు సంక్షేమ సంఘం అధ్యక్షుని పోటీల్లో నిలబడ్డారు. బోడా వెంకటేశ్వరరావు(శ్రీను) ఘన విజయం సాధించారు. వెంకటేశ్వరరావుకు 146ఓట్లు రాగా, మరో అభ్యర్థి మాజిద్ ఖాన్‌కు 86ఓట్లు, సయ్యద్ సలీమ్‌కు 22ఓట్లు, 1ఓటు చెల్లలేదు. 60ఓట్ల మెజారిటీతో బోడా వెంకటేశ్వరరావు బబ్బుగూడ అధ్యక్షునిగా గెలుపొందారు. ఈమేరకు ఎన్నికల అధికారి చాంద్ భాషా బోడా వెంకటేశ్వరరావుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తనపై విశ్వాసంతో బస్తీ వాసులు భారీ మెజారిటీతో గెలిపించారని బస్తీని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులతో కలిసి ముందుకు వెళతామని పేర్కొన్నారు.

### రామాంజనేయ దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు

యూసుఫ్‌గూడ, జనవరి 21, ప్రభాతవార్త : అయోధ్యలో శ్రీరామమందిరం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 22 సోమవారం మోతీనగర్ ఎక్స్‌టెన్షన్‌లోని శ్రీశ్రీశ్రీ శివ రామాంజనేయ దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 6గంటల నుంచే అభిషేకం, 9గంటలకు శ్రీసీతారాముల కళ్యాణం, సాయంత్రం 5:00 గంటలకు దీపోత్సవాలు, 5:30గంటలకు భజన కార్యక్రమాలు, కర సేవకులకు సన్మానం, శోభాయాత్ర మోతీనగర్ నుండి మొదలై పురవీధుల్లో భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## మైసమ్మ దేవాలయంలో విస్తృత ఏర్పాట్లు
#### జైస్వాల్ గార్డెన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్

ముషీరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త: అయోధ్య శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జైస్వాల్ గార్డెన్‌లోని శ్రీమైసమ్మ దేవాలయ కమిటీ, కాలనీ వెల్ఫేర్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో దేవాలయంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు జైస్వాల్ గార్డెన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాలయాన్ని సుందరంగా ముస్తాబుచేసి, ప్రత్యేక పూజలు నిర్వహించటంతో పాటు ఆలయ ప్రాంగణంలో అయోధ్య ప్రత్యేక ప్రసారాల కోసం ఎల్ఈడీ తెరను ఏర్పాటుచేస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎన్.రమేష్‌గౌడ్, ఛైర్మన్ జి.ప్రసన్నాంజనేయులు, వెల్ఫేర్ ఛైర్మన్ ఏ.రామాగౌడ్, ప్రధాన కార్యదర్శి బి.మధుసూదనాచారి, ఆలయ కమిటి మరియు వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు జి.సురేందర్, బి.వినోద్‌కుమార్, పి.శ్రీహరిచారి, ఎస్.శ్రీధర్‌గౌడ్, విజయ్‌బాబు, ప్రవీణ్‌కుమార్, కే.లక్ష్మీకాంత్‌గౌడ్, కే.అశోక్‌కుమార్ పాల్గొన్నారు.



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ మాధవీనగర్ కాలనీలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో బిపి పరీక్షించుకుంటున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, కార్పోరేటర్ సాగర్‌గౌడ్

## 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం
#### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్



కాంగ్రెస్‌లో చేరుతున్న బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి భాస్కర్‌రెడ్డి

చిక్కడపల్లి, జనవరి 21 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయడం తథ్యమని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో శాసనసభ ఎన్నికల ఫలితాలే పునరావృతం అవడం ఖాయమని అన్నారు. ఆదివారం గాంధీనగర్ డివిజన్ బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి ఎల్లూరి భాస్కర్‌రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ప్రఫుల్‌రాంరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## పాతబస్తీలో ప్రత్యేక ఓటర్ నమోదు



కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

చార్మినార్, జనవరి 21 ప్రభాతవార్త : పాతబస్తీ చార్మినార్, బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గాలలో రెండు రోజుల పాటు కొనసాగిన ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. దూద్‌బౌలి, రంనాస్‌పుర, కిషన్‌బాగ్ ప్రాంతాలలోని పలు పోలింగ్ బూత్‌లలో కొత్త ఓటర్ నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియను బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగుతున్నందున 18 సంవత్స రాలు నిండిన యువతీ, యువకులు తప్పకుండ తమ పేరును ఓటర్ జాబితాలో నమోదు చేయించుకోవాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు అబేద్ అలీ, మహ్మద్ ఇక్బాల్, నజీర్ ఖాన్, నదీంషా, జుబేర్ అలీతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మేరు సంఘం ఎన్నికలు



సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మేరు సంఘం ప్రతినిధులు

చార్మినార్, జనవరి 21 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మేరు సంఘం ఎన్నికలకు ఎన్నికల అధికారులను మేరు సంఘం అడ్‌హాక్ కమిటి నియామకం చేసింది. కమిటి ఆధ్వర యంలో శనివారం పాతబస్తీ దారుషిఫా మేరు భవనంలో జరిగిన సమావేశంలో ఎన్నికల అధికారులను నియమించటం జరిగింది. ఎన్నికల అధికారిగా పోలంపల్లి సురేష్ కుమార్, సహాయ ఎన్నికల అధికారిగా దాచ జగదీష్ చందర్, పరిశీలకులుగా సొన్నాకుల శ్రీనివాస్‌ను నియమించామని అడ్‌హాక్ కమిటి కన్వీనర్ అడపా వెంకటేశ్వరరావు తెలిపారు. ఎన్నికల తేదీని ఎన్నికల అధికారులు త్వరలో ప్రకటిస్తారని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో అడ్‌హాక్ కమిటి సలహాదారులు కోవూరు భాస్కరరావు, పాడిశెట్టి నర్సిం గరావు, కన్వీనర్ అడపా వెంకటేశ్వరరావు, కో కన్వీనర్లు ఎస్.బి.సంఘేవార్, డి.నర్సిం గరావు, కమిటి సభ్యులు పెండ్యాల సూర్య ప్రకాష్, డి.శ్రీనివాస్, ఒడెల సత్యనారాయణ,, కీర్తి శుఖర్, మునగాల దీన్ దయాల్ పాల్గొన్నారు.



సికింద్రాబాద్‌లోని గుజరాత్ సమాజ్ నిర్వహించిన గుజరాతీ ఏక్‌తా మహోత్సవంలో పాల్గొన్న గుజరాతీలు



ఎంపిపి సుదర్శన్‌రెడ్డికి శ్రీరామ అక్షింతలను అందజేస్తున్న విహెచ్‌పీ నాయకులు

## నేడు రాష్ట్ర ప్రభుత్వ సెలవు ప్రకటించాలి

**ఘట్‌కేసర్, జనవరి 21, ప్రభాతవార్త:** ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరామమందిరంలో ప్రాణప్రతిష్ట సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, విహెచ్‌పీ నాయకులు కోరారు. ఘట్‌కేసర్ ఎంపిపి చాంబర్‌లో ఉప్పల్ భాగ్ విశ్వహిందూపరిషత్ నాయకులు ఎంపిపి వైఎస్‌ఆర్‌ను కలిసి అయోధ్య రామయ్య అక్షింతలను అందజేశారు. అయోధ్య భవ్యరామమందిరం నిర్మాణం పూర్తి చేయడంతో రేపు ఆలయంలో ప్రాణప్రతిష్ట ఉందని దేశ ప్రజల కలను ప్రధాని నరేంద్రమోదీ సాకార ం చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం సెలవు ప్రకటించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, విహెచ్‌పీ ఉప్పల్‌బాగ్ కార్యదర్శి ముక్తేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సురేశ్‌రెడ్డి, బోడుప్పల్ అధ్యక్షులు రమేశ్‌రెడ్డి, సభ్యులు పాటి మహిపాల్‌రెడ్డి, కప్పరగళ్ల అంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత వైద్య శిబిరం పోస్టర్‌ను ఆవిష ్కరిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు

**ఘట్‌కేసర్, జనవరి 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని శ్రీవిద్యాఆసుపత్రిలో ఈనెల 27న జరిగే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. శనివారం విద్యాఆసుపత్రిలో శిబిరం పోస్టర్‌ను ఆయన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దాసారపు శ్రీనివాస్, సిబ్బంది, నాయకులతో కలసి ఆవిష్కరించారు. శ్రీవిద్యాఆసుపత్రిలో బేగంపేట్ కిమ్స్-సన్షైన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే శిబిరంలో సీనియర్ గుండె వైద్యులు డాక్టర్ కస్తూరి శ్రీధర్ పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎదులాబాద్ వార్డుసభ్యులు చక్కల రాంచందర్, నాయకులు బసవరాజుగౌడ్, సాయి, రమేష్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారాముల విగ్రహాల ఊరేగింపు



ఎదులాబాద్‌లో సీతారాముల ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, జనవరి 21, ప్రభాతవార్త:** అయోధ్యలో శ్రీబాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట సోమవారం ఉండటంతో ఆదివారం ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో శ్రీసీతారాముల ఉత్సవ మూర్తులను గ్రామంలో ఊరేగించారు. బిజెపి నాయకులు, గ్రామప్రజలు జైశ్రీరామ్ అంటూ పల్లకిలో ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. రామాలయ ం నుంచి ప్రారంభమైన ఊరేగింపు పలు వీధుల్లో కొనసాగింది. సోమవారం అయోధ్యలో రామప్రతిష్ట సందర్భంగా ప్రజలు ఇంటి గుమ్మాలకు మామిడి ఆకులు కట్టి సాయంత్రం ఇంట్లో దీపావళీ లాగా ఐదు దీపాలను వెలిగించాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయాలని సూచించారు. ఇప్పటికే శ్రీరామతీర్థ క్షేత్ర ట్రస్టు ద్వారా అయోధ్య రామయ్య అక్షింతలను అన్ని గ్రామాలల్లో పంపిణీ చేశారని తలపై అక్షింతలను వేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, మండల పార్టీ ఉపాధ్యక్షులు సాల్వేరు రఘు, నాయకులు నరేందర్‌రెడ్డి, సంకు మల్లేశ , కంట్లం చెన్నప్ప, ఎర్రోళ్ల సుదర్శన్, అరవింద్, వెంకట్‌రాజుగుప్త, కుమార్, అంజనేయులు, శేఖర్, వెంకటేశ్, బాలరత్నం, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్రీడలు

**హుస్నాబాద్ టౌన్, జనవరి 21, ప్రభాతవార్త :** అఖిల భారత విద్యార్థి పరిషత్(ఎబివిపి) ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిల సందర్భంగా సంఘం హుస్నాబాద్ పట్టణ శాఖ ఆధ్వ ర్యంలో ఆదివారం నాలుగవ రోజు వరకు వాలీబాల్,క్రికెట్,వ్యాసరచన పోటీ లను పూర్తయినట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య తెలిపారు. నిర్వహించిన క్రికెట్ పోటీలో హుస్నాబాద్‌లోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రతిభకనపరచగా మొదటిస్థానంలో నిలవగా రన్నర్స్‌గా మోడల్ స్కూల్ సీనియర్ జట్టు, వాలీబాల్‌లో హుస్నాబాద్ మోడల్‌స్కూల్ (ఆదర్శ పాఠశాల) సీనియర్స్ విన్నర్, రన్నర్స్‌గా అదే పాఠశాల జూనియర్ జట్లు విజేతలుగా నిలిచినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆదిత్య మాట్లా డుతూ స్వామి వివేకానంద అతి చిన్న వయస్సులోనే ప్రపంచ దేశాలలో మన దేశ సంస్కృతిని చాటిచెప్పారని గుర్తు చేశారు.ఆయన ఆశయ సాధనకు నేటి యువత పాటుపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్, చరణ్,రాజేష్,రాజు,సందీప్,రాహుల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే

### బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌గౌడ్

**హుస్నాబాద్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త :** భారత సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపైఉందని బిసి సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ అన్నారు.ఆదివారం హుస్నాబాద్‌లో ఆయన మాట్లాడుతూ నేడు(సోమవారం) అయోధ్యలో రామమందిరంలో రామ విగ్రహ ప్రాణప్రతిష్ట ఉన్నందున నియోజకవర్గంలోని మద్యం దుకాణాలు, బార్‌లు, చికెన్, మటన్ దుకాణాలు స్వచ్ఛందంగా సాయంత్రం 6 గంటలవరకు బంద్ చేసి సంస్కృతి సాంప్రదాయం కాపాడాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కన్నోజు చొక్కాచారి, వరియోగుల అనంతస్వామి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మెరుగైన పాంపర్స్ ప్రీమియం కేర్‌ను విడుదల

భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న డైపర్ బ్రాండ్ పీఅండ్‌జీకు చెందిన పాంపర్స్ సరికొత్త మెరుగైన ప్రీమియం కేర్ శ్రేణి డైపర్ప్యాంట్‌లను విడుదల చేసింది.ఇది భారతదేశంలోని తల్లులచే 1మృదువైన 1 ఆల్‌ఇన్ వన్ డైపర్‌గా ఓటు వేయబడింది.



శ్రీరాముని జెండాలను, తోరణాలను ఏర్పాటు చేసిన బిఆర్‌ఎస్ నాయకుడు సాత ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ బిఆర్‌ఎస్ యూత్ ప్రెసిడెంట్ పాండు రంగారెడ్డి

## సొంత ఖర్చుతో శ్రీరాముని జెండాలు, తోరణాలు ఏర్పాటు

**శంకర్‌పల్లి, జనవరి 21 ప్రభాతవార్త:** అయోధ్యలో శ్రీరాముని విగ్రహం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శంకర్‌పల్లి మాజీ ఉప సర్పంచ్, బిఆర్‌ఎస్ నాయకుడు సాత ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ బిఆర్‌ఎస్ యూత్ ప్రెసిడెంట్ పాండు రంగారెడ్డి తమ సొంత ఖర్చులతో మున్సిపల్ పరిధిలో శ్రీరాముని జెండాలను, తోరణాలను ఏర్పాటు చేశారు. ఆదివారం నాడు తమ అనుచరులతో కలిసి వారే స్వయంగా తోరణాలు కట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# రామ నామంతో మారు మ్రోగిన వికారాబాద్

### రామ జపం యజ్ఞంలో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి



పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు, యువకులు

**వికారాబాద్,జనవరి 21, ప్రభాతవార్త:** అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట ను పురస్కరించుకుని వికారాబాద్ పట్టణంలో ఆదివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని కొత్రేపల్లి నుంచి ఎన్నెపల్లి, ఎన్టీఆర్ చౌరస్తా, బీజేఆర్ చౌరస్తా, ఆలంపల్లి మీదుగా కొత్తగడి వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో బీజేపీ నాయకులు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జై శ్రీరామ్ నామ స్మరణ తో పట్టణ వీధులు మారుమ్రోగాయి. అదేవిధంగా పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శ్రీరామ జపం యజ్ఞ కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా జడ్పీ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి హాజరయ్యారు. భక్తులతో పాటు శ్రీ రామ జపం యజ్ఞంలో చైర్‌పర్సన్ పాల్గొన్నారు.



శ్రీరామ జపం యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల

## భక్తులతో కిటకిటలాడిన తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, జనవరి 21, ప్రభాతవార్త:** తునికి శ్రీ నల్లపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. ఈఓ మోహన్ రెడ్డి, చైర్మన్ తాళ్ల గోపాల్‌రెడ్డి, ప్రధాన అర్చకులు శివప్పలు శ్రీనల్ల పోచమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకం చేసి, ప్రత్యేకంగా అలంకరించి, కుంకుమార్చన చేసిన తర్వాత భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. భక్తులు శివసత్తుల విన్యాసాల నడుమ బోనాలను డప్పుచప్పుళ్లతో ఆలయం చుట్టూ ఊరేగించి, అమ్మవారికి బోనం నైవేద్యం, ఒడి బియ్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆలయంకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈఓ తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార ్యక్రమంలో వీరితో పాటు ఆలయం జూనియర్ అసిస్టెంట్ వేంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు బండి సాయాగౌడు, భక్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్‌డిఓ

**చౌటకూరు, జనవరి 21, ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటురుగా పేరు నమోదు చేసుకోవాలని ఆర్‌డిఓ పాండు సూచించారు. ఆదివారం చౌటకూరులో ఓటరు నమోదు కేంద్రాన్ని ఆర్‌డిఓ పరిశీలించారు. కేంద్రంలో ఓటరు నమోదు, ఓటులో మార్పులు చేర్పుల తీరును పరిశీలించారు. మృతి చెందిన వారి పేర్లను ఓటరు లిస్టు నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 313 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓటు నమోదు కేంద్రాల్లో 959 మంది ఓటు నమోదుకు, పోలింగ్ బూత్‌ల, చిరునామాల మార్పుకు 229 మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించనున్నా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో చౌటకూరు, జోగిపేట తహసీల్దార్‌లు ఈశ్వర్ రాణి, అంథోని డియోనిసియా, బిఎల్‌ఓలు దుర్గమ్మ, నాగమణి, సత్యవతి, అనపూయ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయంలో భక్తుల సందడి

**పాపన్నపేట, జనవరి 21, ప్రభాతవార్త:** అమ్మలగన్న అమ్మ మాయమ్మ దుర్గమ్మ అంటూ భక్తుల నామస్మరణతో ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయం ఆదివారం మార్మోగింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకోవడం తో ఆలయ పరిసరాలు భక్తులతో కోలాహలంగా మారాయి. తెల్లవారు జామున అర్చకులు అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలు, రంగు రంగు పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి కుంకుమార్చన, ఒడి బియ్యం సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ బాలగౌడ్, ఇఓ మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు

**సదాశివపేట, జనవరి 21, ప్రభాతవార్త:** ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో శ్రీబలరాముడి ప్రాణప్రతిష్ట పూజా కార్యక్రమాలను పురస్కరించుకుని పట్టణంలో శ్రీరామకీర్తనలు ఆలపించారు. పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించి ఆలయం నుంచి శ్రీరామ నామాన్ని జపిస్తూ ఊరేగింపు నిర్వహించారు. చిన్నారులు శ్రీరామ నామాన్ని జపించడం చూపరులను ఆకట్టుకుంది.

## కబేలా మూయండి-మద్యపానం నిషేధించండి

**పాపన్నపేట, జనవరి 21, ప్రభాతవార్త:** ఈ నెల 22వ తేదీన ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో భవ్య రామమందిరంలో శ్రీరాముల విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట మహోత్సం నిర్వహిస్తున్నందుకు ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయ పరిసరాల్లోని కబేలాను మూసేసేలా, మద్యం తాగ కుండా చర్యలుతీసుకోవాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ బాధ్యులు ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఇఓ మోహన్‌లకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్ మండల అధక్షుడు బోల కృష్ణ, మండల గోరక్ష ప్రముఖ్ చరణ్‌లు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు అయోధ్య వైపు చూస్తున్నాయని, 5 శతాబ్దాల తరువాత మహో న్నత కార్యక్రమాలు కొనసాగుతున్నందున పవిత్రమైన ఏడుపాయల వన దుర్గ భవానిమాత ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా(జంతు బలులు, మద్యం తాగకుండా) తగు చర్యలు తీసుకోవాలని వారు వినతి చేయగా అందుకు చైర్మన్ బాలగౌడ్, ఇఓ మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందించి నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల గోరక్ష సహ ప్రముఖ్ గోపి, వంశీ, పవన్, శ్రీనివాస్, రామ్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాఘవాచారి

# ఐక్యమత్యంతోనే హక్కుల సాధన

### స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాఘవాచారి

**ఆమనగల్లు, జనవరి21, ప్రభాతవార్త:** న్యాయమైన హక్కులు సాధించాలంటే అందరూ ఏకాభిప్రాయం, ఐక్యమత్యంతో ముందుకు సాగితేనే లక్ష్యం నెరవేరుతుందని స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి అన్నారు. కులవృత్తిపై ఆధారపడిన స్వర్ణకారులు నేడు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి ప్రభుత్వ తోడ్పాటు అవసరం ఎంతైన ఉందని ఆయన తెలిపారు. ఆమనగల్లు మండల కేంద్రంలోని కళ్యాణి గార్డెన్స్ ఫంక్షన్ హాలులో జరిగిన ఆమనగల్లు సర్ణకారుల కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం, నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామదాసు లక్ష్మణచారి, రాష్ట్ర కార్యదర్శి చారి, కార్యదర్శి తవుడుజు రమేశ్‌చారి, సహాయ కార్యదర్శి పోతులూరి చారిలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమనగల్లు సంఘం అధ్యక్షుడు కాసోజు రాముచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు రాఘవాచారి మాట్లాడుతూ స్వర్ణకారుల సంఘాన్ని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ వ్యవస్థలు వచ్చిన తరువాత గ్రామీణ ప్రాంతాల స్వర్ణకారుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడిందని, ప్రభుత్వాలు కులవృత్తుల ఆధారంగా చేసుకుని స్వర్ణకారులకు అండగా నిలబడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చింతోజు వివేకానందచారి, కర్నెకంటి రామాచారి, దార్ల కిరణ్‌చారి, పోలోజు బ్రహ్మాచారి, రాఘవాచారి, శంకరాచారి, గిరి, మురళి, కిరణ్, జగద్వీరాచారి తదితరులు ఉన్నారు,

### నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం...

ఆమనగల్లు స్వర్ణకారుల సంఘం నూతన కమిటీ చేత ఆదివారం కళ్యాణా గార్డెన్స్‌లో పదవి బాధ్యతల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. పట్టణంలోని కుటుంబ సమేతంగా హాజరైన ప్రమాణ స్వీకారోత్సవంలో అధ్యక్షుడిగా కాసోజు రాముచారి (గోల్డురాము) ఉపాధ్యక్షుడిగా చింతోజు వివేకానందచారి, కర్నెకంటి రామాచారి, గౌరవ అధ్యక్షులుగా బ్రహ్మాచారి, సహాయ కార్యదర్శి దార్ల కిరణ్‌చారి, కార్యవర్గ సభ్యులుగా తాండోజు తేజ బ్రహ్మాచారి, కొండోజు రంగాచారి, కొండోజు మధుచారి, పోలోజు సాంబమూర్తి, కాసోజు సుదర్శనాచారి, వెంకటేశ్‌చారి, యాదగిరిచారి, జగన్‌చారి, వెంకటేశ్‌చారి, వెంకటేశ్, కాసోజు రాంచంద్రయ్యచారి, కర్నెకంటి రాజేశ్వరాచారి, శ్రీనివాసాచారి, శ్రీనివాసాచారి, జగద్వీరాచారిల చేత రాష్ట్ర అధ్యక్షుడు రాఘవాచారి ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు.

## మల్లురవికి అభినందనలు



మల్లురవిని అభినందిస్తున్న ఆసీఫ్ అలీ

**ఆమనగల్లు, జనవరి21, ప్రభాతవార్త:** ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవిని రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆసీఫ్ అలీ ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం అలీ మల్లురవిని మార్యద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్ఛాలు అందజేసి, శాలువా కప్పి అభినందించారు. ఈమేరకు ఆసీఫ్ అలీ మాట్లాడుతూ భవిష్యత్తులో మల్లురవి మరిన్ని పదవులు అధిరోహించి ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. మల్లురవిని కలిసిన వారిలో కాంగ్రేస్‌పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

## జ్ఞాన ప్రచార సభ నివాళులు



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఒగ్గు మహేశ్

**ఆమనగల్లు, జనవరి21, ప్రభాతవార్త:** అక్ష్యరాస్యతతోనే సమాజం వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వసించేవాడని ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేశ్ అన్నారు. జ్ఞానాన్ని ప్రసాధించే విద్యాభివృద్ధికి అంబేద్కర్ ఎనలేని కృషి చేశాడని, అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం జ్ఞాన ప్రచార సభ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఒగ్గు మహేశ్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జంతుక శంకర్, డాక్టర్ భాస్కర్, ఒగ్గు వినయ్, దేవేందర్‌గిరి, మహేశ్, జగదీశ్, సురేష్, కుమార్, ఈరమ్మ, ఎల్లమ్మ, మంజుల, మమత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**సిద్దిపేట రూరల్, జనవరి 21, ప్రభాతవార్త :** పట్టణ పద్మశాలి సమాజం అధ్వర్యంలో అదివారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి సమాజం,మార్కండేయ దేవాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ సంపత్ కుమార్‌గౌడ్, డాక్టర్ ఎస్.లక్ష్మి, డాక్టర్ మమతారెడ్డి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సమాజం అధ్యక్షులు కాముని రాజేశం, ప్రధాన కార్యదర్శి చేర్యాల మల్లికార్జున్, కోశాధికారి ముదిగొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెద్ది అశోక్, ఇప్పకాయల శ్రీహరి, గుండు రవితేజ, సిరిగాది బాలరాజు, కొండబత్తిని రాజకోటి, సూరం ప్రసాద్, పెద్ది శ్రీనివాస్, విశ్వా అసుపత్రి ప్రతినిధి సాయి తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్యకు ఆర్థిక సహాయం

**రామచంద్రాపురం, జనవరి 21, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్‌లో నివాసం ఉంటున్న బికే యాదయ్యకు భారతీ నగర్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ఆదివారం ఆర్థిక సహాయం చేశారు. గత కొంత కాలంగా బికే యాదయ్య కాలుకు ఇన్ఫెక్షన్ కావడంతో అనారోగ్యానికి గురై అవస్థలు పడుతున్నట్లు తెలుసకున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ఆదివారం రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డితో కలిసి 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు జగన్నాథ్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## బోరంచ పోచమ్మను దర్శించుకుని జుక్కల్ ఎమ్మెల్యే

**మనూర్, జనవరి 21, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలువుండి నిత్యం భక్తులతో పూజలు అందుకుంటున్న నల్ల పోచమ్మ ఆలయాన్ని ఆదివారం జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ మర్యాదలతో అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సుదాకర్‌రెడ్డి, అనురాగ్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, సిద్దారెడ్డి, బాబురావు గోవింద్‌రావు, జైపాల్‌రెడ్డి, ఆరీఫ్ తదతరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో ఊర్ల పండుగలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ఉత్సవకమిటీ సభ్యులు

## ఘనంగా ఊర్ల పండుగ..పాల్గొన్న ప్రజలు

**ఘట్‌కేసర్, జనవరి 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం ఊర్లపండుగ ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ సమీపంలోని బొడ్రాయి వద్ద జరిగిన పండుగలో ప్రజాప్రతినిధులు, పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, కులసంఘాల నాయకులు, పనిబాటలవాళ్లు పాల్గొన్నారు. వచ్చే ఆదివారం శ్రీగట్టుమైసమ్మ జాతర నిర్వహించనుండటంతో అనవాయితీ ప్రకారం ఊర్ల పండుగ జరిపారు. ఈనెల 28న జరిగే అమ్మవారి జాతరలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ ఎంపిపి బండారి దాసుగౌడ్, కౌన్సిలర్లు బండారి అంజనేయులుగౌడ్, కడుపోల్ల మల్లేశ్, మాజీ ఉపసర్పంచ్ రాజబోయిన యాదగిరియాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, వివిధ కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ కల్పించిన ఓటును అమ్ముకోవద్దు: అశోక్

### అంబేద్కర్ రచనలు ప్రపంచానికి మార్గదర్శకం



అంబేద్కర్ విగ్రహం ఆవరణలో ప్రతిజ్ఞ చేస్తున్న అశోక్‌గౌడ్, అరుణ్‌కుమార్ తదితరులు

**ఘట్‌కేసర్, జనవరి 21, ప్రభాతవార్త:** అంబేద్కర్ విదేశీవిద్యను అభ్యసించి అనేక సేవలు అందించినప్పటికీ ఆయన పట్ల వివక్ష చూపి తగిన గుర్తింపు ఇవ్వలేదని తెలంగాణ ఉద్యమకారుడు-ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి ఉట్కూరి అశోక్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 145వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుడు అశోక్‌గౌడ్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అశోక్‌గౌడ్ మాట్లాడుతూ తలరాతను మార్చేందుకు ప్రతిఒక్కరికి ఓటుహక్కును నాడు అంబేద్కర్ కల్పిస్తే నేడు ప్రజలు దానిని తరాజులో పెట్టి నోటుకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల పుణ్యమా అంటూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అగ్రవర్ణాలతో పోటీపడే స్థాయికి వచ్చారని పేర్కొన్నారు. నేటి సమాజంలో అంటరానితనం, అస్పృశ్యత లాంటి సామాజిక రుగ్మతలపై యువత చైతన్యవంతులై ఉండాలని మనుషుల మధ్య తారతమ్యా లేకుండా జీవించాలని అశోక్‌గౌడ్ సూచించారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగ పీఠికపై అందరూ ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, గంగపుత్రసంఘం అధ్యక్షులు నర్సింగ్‌రావు, నాయకులు తోక బాలయ్య, రాజేశ్‌కుమార్, సత్యం, సత్తిరెడ్డి, హరిప్రసాద్, అంజయ్య, గణేశ్‌గౌడ్, కృష్ణంరాజు, ఆనంద్, దుర్గ, నిఖిల్, విష్ణు, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్

**అమీన్‌పూర్, జనవరి 21 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళిక రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు శ్రీవాణినగర్ కాలనీలో 81 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహాగౌడ్, కమీషనర్ జ్యోతిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ కల్పన ఉపేందర్‌రెడ్డి, బోయిని బాలమణి బాలరాజు, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోల్డన్ స్టార్ప్ యూత్ అసోసియోషన్ అత్మీయ సమ్మేళనం

**హత్నూర జనవరి 21, ప్రభాతవార్త:** హత్నూర మండలం కొన్యాల గ్రామంలో గోల్డన్ స్టార్ప్ యూత్ అసోసియోషన్‌ను ఏర్పాటై 25 సంవ త్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం గ్రామంలో అత్మీయ సమ్మేళన కార్యాక్రమాన్ని నిర్వహించారు. అసోసియోషన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యాక్రమాలను నెమరు వేసుకున్నారు.ఈసందర్భంగా వ్యవస్థాపకులు నాగభస్కర్, రామిరెడ్డి, వీరారెడ్డి,ప్రభురెడ్డి,మారుతీరాజు,హజరైన సభ్యులు మాట్లాడుతూ నేటి యువత వ్యక్తిగతమైన ప్రయోజనాలతో పాటు,గ్రామం కోసం,దేశం కోసం అలోచించే విధాంగా అలోచన విధానాలు ఉండాలని గుర్తుచేశారు. తమ అసోసియోషన్ అలోచనలను, ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళడానికి తమవంతు కృషి చేస్తామని అన్నారు.

## బిఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన తీగుల్‌నర్సాపూర్ సర్పంచ్

**జగదేవ్‌పూర్, జనవరి 21 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్ నర్సాపూర్ గ్రామ సర్పంచ్ గర్నెపల్లి రజిత రమేష్ ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీని వీడి సుమారు 100 మంది తీగుల్‌నర్సాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు పుల్లం శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి తూంకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుంటుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలందరికీ అందిస్తామని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని ప్రధానమంత్రిగా రాహుల్‌గాంధీని ఎన్నుకుందామని తెలిపారు.

## కొండపోచమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

కొండపోచమ్మ ఆలయ అభివృద్ధి విషయాన్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్తానని తూంకుంట నర్సారెడ్డి తెలిపారు. అదేవిధంగా జాతర ఉత్సవాలకు మంత్రిని ఆహ్వానించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు న్యాలమడుగు హన్మంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కేసిరెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ పిఎ సిఎస్ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, కొండపోచమ్మ మాజీ చైర్మన్ బత్తుల మల్లేశం, కాంగ్రెస్ నాయకులు జనార్ధన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు రజిత రవీందర్‌రెడ్డి, మొగిలి లక్ష్మి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసిలు మహేష్, మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుబ్బ శ్రీనివాస్, బీరయ్య, సత్య నారాయణ, బిక్షపతి, రాజు, శ్రీను, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.